కర్నూలు | నంద్యాల వార్త

II జనవరి 2026 ఆదివారం పేజీలు 4

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తాం.. : మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు సీటీ , జనవరి 10, ప్రభాతవార్త:
ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక రాంబోట్ల స్వామి గుడి దగ్గర నుంచి చిన్న అమ్మవారి శాల వరకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో తలపెట్టిన కలశ యాత్రను ఈరోజు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టిజి వెంకటేష్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తాము ముందు ఉంటామని తెలిపారు. రాష్ట్ర మంత్రిగా భరత్ ఎంతగానో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చేందుకు ఎంతగానో కష్టపడుతున్నారని తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుతో చదువుకున్న వైశ్య యువతకు ఉపాధి అవకాశాలు ఎంతగానో ఉంటాయని టీజీ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం

ఆర్యవైశ్యుల మనోబాలను గమనిస్తూ, వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. మంత్రి టీజీ భరత్ చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాసవి మాత పుట్టిన ప్రాంతమైన పెనుగొండ జిల్లాకు వాసవి మాత పెనుగొండ జిల్లాగా నామకరణం చేశారని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆర్యవైశ్యులు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. గత 20 సంవత్సరాలుగా శేషగిరి శెట్టి ఆధ్వర్యంలో కళశ యాత్రను నిర్వహిస్తున్నారని, ఇది ఎంతో పవిత్రంగా నిష్ఠగా చేయవలసిన కార్యక్రమం అన్నారు. ఆర్యవైశ్య సోదరీమణులు ఎంతో కష్టమైనప్పటికీ నియమనిష్ఠలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో భక్తి భావం పెంపొంది, క్రమశిక్షణ అలబడుతుందని టీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లలితా పీఠం సుబ్బిస్వామి, సాయిబాబా, నాగ వీరాంజనేయులు, సుబ్రహ్మణ్యం, రవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై.. చిత్తశుద్ధి ఏది..?

- లోపించిన పర్యవేక్షణ.. - ఇదేమి కర్మరా బాబు అంటున్న ప్రజలు

బండిఆత్మకూరు, జనవరి 10, ప్రభాతవార్తః
మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే పరిసరాల పరిశుభ్రత చాల అవసరం అయితే పరిశుభ్రతపై రాష్ట్ర ప్రభుత్వం నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ పేరిట ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఒక ప్రత్యేక కార్య క్రమం ఏర్పాటు చేసింది. అయితే బండిఆత్మకూరు మండలంలో మాత్రం ప్రభుత్వ అదేశాలను బేఖాతరు చేస్తు ప్రభుత్వ కార్యక్రమాన్ని అబాసుపాలు చేస్తున్నారు. ఏ గ్రామ శివారులో చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్తను ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్త సేకరణ కేంద్రాలకు తరలించాలి. దాని ద్వారా ఎరువులు తయారుచేసి పంచాయితీ ఆదాయం పెంచుకోవాలి కానీ అధికారులు అవి ఏవి పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో సేకరిస్తున్న చెత్త చేదారాన్ని గ్రామ శివారుల్లో కుప్పలు తెప్పలుగా పడేస్తున్నారు. దీని కారణంగా ప్రజలు అనారోగ్యభారీన పడడం సహజంగా మారింది. కేవలం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే గ్రామాల్లో అపరిశు భ్రత చోటుచేసుకుందని అయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. స్వచ్ఛతపై అధికారులకు చిత్తశుద్ధి ఉందా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో గ్రామ పంచాయితీ అధికారులు, మండలంలో మండల పంచాయితీ అధికారుల పర్యవేక్షన పూర్తిగా లోపించడంతో ప్రజలకు కష్టాల తప్పడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టిసారించి స్వచ్ఛతపై నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అదేశాలను అమలయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పొట్ట చేత పట్టుకుని.. పిల్లాపాపలతో వలస..!

- వలసబాటలో నిట్రవట్టి, విరుపాపురం
- బతుకుదెరువు కోసం తెలంగాణకు పయనం

మండలంలోని నిట్రవట్టి, విరుపాపురం గ్రామాల్లో దాదాపు 40 కుటుంబాలు తెలంగాణ రాష్ట్రానికి వలస వెళ్లారు. ఉపాధి కరువై పొట్ట చేతపట్టుకుని కూలీలు వలసబాట పట్టారు. గ్రామంలో పనులు లేకపోవడంతో బతుకుదెరువు కోసం కుటుంబాలకు కుటుంబాలే తెలంగాణ ప్రాంతానికి వలస వెళ్తున్నాయి.



హాలహర్వి, జనవరి 10, ప్రభాతవార్త :
సొంత ఊరిలో పని దొరక్క, ఆకలి తీర్చుకోవడానికి వేరే దారి లేక రైతులు, కూలీలు ఊరు విడిచి వెళ్తుండడం స్థానికంగా కలిచివేస్తోంది. ఇందుకు ప్రధాన కారణాలు గ్రామంలో పనులు లేకపోవడం, ఉపాధి పనులకు నిట్రవట్టి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేక ఇబ్బంది పడుతున్నారు. ఉపాధి హామీ పనులు కూడా ఆశించిన స్థాయిలో అందకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ప్రస్తుతం పత్తి, మిర్చి, కూరగాయలు, క్యారెట్ కోతలు ముమ్మరంగా సాగుతుండడంతో అక్కడ పనులు దొరుకుతాయనే ఆశతో నిట్రవట్టి ప్రజలు అటువైపు వెళ్తున్నారు. గ్రామంలోని చాలా ఇళ్లకు తాళాలు వేసుకుని మరియు చదువుకునే పిల్లలు కూడా తల్లిదండ్రులతో పాటు వలస వెళ్లాల్సి రావడంతో వారి చదువు ఆగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సొంత ఊరిలో పని ఉంటే మేం ఎందుకు వలస వెళ్తామని వలస వెళ్తున్న కూలీలు వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పథకం కింద మరిన్ని పనులు కల్పించాలని, వలసలను నివారించాలని నిట్రవట్టి గ్రామస్తులు కోరుతున్నారు.

మా బాబుకు.. మరోజన్మనిచ్చిన డాక్టర్..!

: ఇది వైద్య వృత్తికి గౌరవం పెంచిన ఉదాహరణ
: డాక్టర్ ఆదిత్య శ్రీనివాస సేవ, విలువలు, నైతికతను వారసత్వంగా పొందిన డాక్టర్ ఆదిత్య కుమార్

ఆదోని క్రైమ్ జనవరి 10 ప్రభాతవార్త :

కర్నూలు జిల్లా ఆదోని కి చెందిన యువ వైద్యుడు, మానవత్వానికి మరో పేరు అయిన డాక్టర్ ఆదిత్య కుమార్ ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ ఆదిత్య శ్రీనివాస గారి కుమారుడుగా మాత్రమే కాకుండా,తన స్వంత సేవలతో, తన నిబద్ధతతో, తన కరుణతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు.ఇటీవల ఒక చిన్న బిడ్డ పిపిహెచ్ఎన్, మెనింజైటిస్, వ్యాప్, తీవ్రమైన మూత్రపిండ వైఫల్యం వంటి అత్యంత ప్రమాదకర వ్యాధులతో బాధపడుతూ బాబును కర్నూలులో 20 రోజులుగా చికిత్స పొందింది.ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆ బిడ్డను ఇంటికి తీసుకెళ్లాలని తల్లిదండ్రులు నిస్సహాయ స్థితిలో నిర్ణయం తీసుకున్నారు.అలాంటి క్షణంలో చివరి ఆశగా డాక్టర్ ఆదిత్య కుమార్ గారి వద్దకు తీసుకొచ్చారు. బిడ్డ పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నప్పటికీ డాక్టర్ ఆదిత్య కుమార్ "ప్రయత్నం చేయకుండా వదిలేయడం నా స్వభావం కాదు" అని తన వైద్య నైపుణ్యం బృందం తో పాటు తన మానవీయ మనసుతో చికిత్స ప్రారంభించారు.అసాధ్యంగా అనిపించిన ఆ పరిస్థితిని సాధ్యంగా మార్చి ఈ రోజు ఆ బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతూ తల్లిదండ్రుల కళ్లలో ఆనందాన్ని అవధులు లేకుండా పోయాయి.ఇది కేవలం ఒక వైద్య విజయం మాత్రమే కాదు మానవత్వం చాటుకుని ఒక కుటుంబానికి జీవితాన్ని ప్రసాదించిన దేవుడిగా ఈ తరం డాక్టర్లకు ఆదర్శంగా నిలిచారు . ప్రజల మధ్య డాక్టర్ల పై నమ్మకం తగ్గుతోందని మాట్లాడే ఈ రోజుల్లో డాక్టర్ ఆదిత్య కుమార్ లాంటి వైద్యులు ఉన్నారని గర్వంగా చెప్పుకోవచ్చు .ఇలాంటి వైద్యులు ఉన్నంతకాలం ప్రాణాలకు రక్షణ ఉంటుంది మానవత్వానికి భవిష్యత్తు ఉంటుంది ప్రజలంతా డాక్టర్ ఆదిత్య కుమార్ ఇటువంటి మరెన్నో ప్రాణాలను కాపాడి మానవత్వం చాటుకోవాలని ఇటువంటి వైద్యులకు ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు

15 వరకు.. సాగునీరు

హాలహర్వి, జనవరి 10, ప్రభాతవార్త;
తుంగభద్ర జలాశయం నుంచి ఎల్ఎల్సీ కాలువకు ఈనెల 15వ తేదీ వరకు పంటలకు సాగునీరు అందిస్తామని జేఈ కిరణ్‌కుమార్ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగ భద్ర జలాశయం గేట్లు నిర్మాణం పనులు జరుగుతుండడంతో రబీ పంటలకు సాగునీరు ఇవ్వలేమని తెలిపారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లు నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత ఏడాది తుంగభద్ర జలాశయం 19 గేట్లు కొట్టుకుపోవడంతో డ్యాం అధికారులు ఇంజనీయర్‌ల సలహా మేరకు జలాశయం 33 గేట్లు తొలగించి కొత్త గేట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. తుంగభద్ర జలాశయంలో 33 గేట్లు ఉన్నాయని, అందులో 15 గేట్లు ఏపీకి, 18 గేట్లు కర్ణాటకకు సంబంధమని ఆయన తెలిపారు. 33 కొత్త గేట్లు నిర్మాణానికి గానూ ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు రూ.55 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు



తెలిపారు. గత మూడు రోజుల క్రితం 18వ గేటు అమర్చడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో 20, 27 గేట్లను అమర్చడం జరుగుతుందన్నారు.

భూ వివాదాలకు.. శాశ్వత పరిష్కారం

: కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ
: మీ భూమి-మీ హక్కు కార్యక్రమం కింద రైతులకు లబ్ధి
: అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్త :
భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో రైతులకు పాత భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. శనివారం కల్లూరు మండలం పందిపాడు గ్రామ సచివాలయంలో "మీ భూమి-మీ హక్కు కార్యక్రమం కింద రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త పాస్ పుస్తకాలలో క్యూఆర్ కోడ్ ఉంటుందని, దాన్ని స్కాన్ చేయగానే సంబంధిత పొలం వివరాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పొలానికి సంబంధించిన అక్షాంశం, రేఖాంశం వంటి వివరాలను ఇతరులు మార్చలేరని, ఈ పాస్ పుస్తకాలను డూప్లికేట్ చేయడం సాధ్యం కాదన్నారు. జాయింట్ ఎల్పిఎం వంటి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. రైతుల పాస్ పుస్తకాలు బ్యాంకుల్లో ఉన్నట్లయితే, తహసీల్దార్ బ్యాంకులతో సమన్వయం చేసి పాత పాస్ పుస్తకాల స్థానంలో కొత్తవాటిని రీప్లేస్ చేసే చర్యలు తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేశామని, పట్టా భూమి ఇనాం భూమిగా నమోదు కావడం, దేవాదాయ భూమిగా చూపడం, 22ఏ కింద పొరపాటుగా చేర్చడం,

చుక్కల భూముల సమస్యలు, వెబ్‌ల్యాండ్ సవరణలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి రెండు నుంచి మూడు నెలల్లో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం కలెక్టర్ రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఇదే సందర్భంగా పందిపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో నమోదైన పిల్లల సంఖ్య, హాజరు వివరాలు, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పిల్లలతో కలిసి కూర్చుని వారికి అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. వంటగది, స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విజయా డైరీ వద్ద.. ఉత్కంఠత..!

: అసలు డైరీలో ఏమి జరుగుతోంది.
నంద్యాల,జనవరి 10,ప్రభాతవార్తప్రతినిధి :
నంద్యాల విజయా పాలడైరీ వద్ద మళ్లీ ఉత్కంఠ రేపుతున్న పరిస్థితి ఏర్పడముతో శనివారము ఉదయం నుండి సాయంత్రము వరకు బారీగా పోలీసు బలగాలు మొహరించారు. మూడు పర్యా యాలు డైరీ వద్ద ఉత్కంఠ రేపుతున్న పరిస్థితి వాతావరణము జరుగుతునేఉంది. త్రిసభ్యకమిటివ పేరుతో నిత్యము టెక్షన్ వాతావరణము కనిపిస్తుంది భూమా విఖ్యత్‌రెడ్డి ,అటు వైసిపి నుండి గంగుల విజయ సింహారెడ్డి, పిపి మదుసూదనరెడ్డి మధ్య మాటల యుద్ధం జరుగుతునే ఉంది. ఎలాగై భూమా విఖ్యత్‌రెడ్డి డిఫాల్టరుగా చేయాలని వారు ఎలా చేస్తారో చూస్తానని విఖ్యత్‌రెడ్డిలు పంతాలకు పోయారు. దీనితో డైరీ వద్ద నిత్యము టెక్షన్ వాతావరణము కొనసాగుతునే ఉంది. చివరకు శనివారము ఎవరు డైరీ వద్ద రాకూడదని ఎవరి నిర్ణయము వారు ఒక సల్డు కవర్‌లో సాయంత్రము 5గంటలకు పంపాలని నిబందన పెట్టడము ఒక వేళ డైరీ వద్దకు వస్తే ఒక్కరు మాత్రమే రావలని తెల్పి చెప్పారు.విఖ్యాత్‌రెడ్డి కవర్ వస్తే త్రీ సభ్యకమిటి నిర్ణయము కూడా సీల్డు కవర్‌లో పంపాలని నిబందనకు వచ్చిటన్లు తెలుస్తోంది. అయితే రాత్రి వరకు ఎలాంటి కవర్లు రాలేని తెలుస్తోంది. మరి ప్రొద్దు పోయిన తర్వాత ఏమైన వస్తుందో వేచి చూడాలి మరీ?

పోలీసులే.. దోచుకున్నారు..!

- **ఎవరి వాటా ఎంత..?**
- **రూ.3 లక్షలు దోచుకున్న.. క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్**
- **నామమాత్రపు చర్యలతో సరిపెట్టిన అధికారులు**

ఒక నిందితుడిని పట్టుకున్న పోలీసులు.. అతనిని స్టేషన్‌కు తీసుకు రాకుండా మార్గమధ్యంలోనే వదిలేసేందుకు.. రూ.మూడు లక్షలు తీసుకున్నారు. మార్గ మధ్యంలోనే అతనిని అలాగే వెనుకకు పంపించారు. గత రెండు రోజులుగా ఈ విషయం హాట్ టాపిక్ గా ఉంది. అయితే అదుపులోకి తీసుకున్న సమయంలో పోలీసులు వారిపై అధికారులకు సమాచారం ఇచ్చే ఉంటారు. తిరిగి వెనుకకు పంపించే సమయంలో మరి అదే అధికారులకు ఏమని సమాచారం ఇచ్చారు. లేక వారు దోచుకున్న రూ.3 లక్షల్లో వాటా ఇచ్చారా.. అనే చర్చ బహిరంగంగా జరుగుతోంది. ఏది ఏమైనా ఈ రూ. 3 లక్షలు దోచుకోవడంలో ఎవరి వాటా ఎంత అనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది.

కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్త :
కర్నూలు నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బస్టాండ్ ప్రాంతంలో జరిగిన నేరాలకు సంబంధించి క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు నిందితుడు హైదరాబాదులో ఉన్నట్లు గుర్తించారు. హైదరాబాద్ వెళ్లి చాకచక్యంగా సదరు నిందితుని పట్టుకున్నారు. హైదరాబాదులోని సంబంధిత పోలీస్ స్టేషన్ కు అతనిని తీసుకువెళ్లి అతని వేలిముద్రలు చెక్ చేసి పాత నేరస్తుడుగా గుర్తించారు. ఆ మేరకు అతనిని కర్నూలు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చేందుకు బయలు దేరారు. మార్గమధ్యంలో సదరు నిందితులతో బేరసారాలు నడిపి అతన్ని వదిలేస్తే మూడు లక్షలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ మేరకు నిందితుడి నుంచి వివిధ ఫోన్ పే అకౌంట్లకు మూడు లక్షలు అమోంట్ పంపించారు. దాంతో సదరు నేరస్తుడిని అక్కడే వదిలేశారు. తిరిగి కర్నూలు పోలీస్ స్టేషన్ కు వచ్చేశారు. అక్కడితో ఒక అధ్యాయం పూర్తయింది.

సదరు నిందితుడు వచ్చి జిల్లా ఎస్పీని ఆశ్రయించాడు. తనకు క్రైమ్ పార్టీ పోలీసులు చెప్పిన కేసుకు ఎలాంటి సంబంధం లేదని.. తనని వాళ్ళు భయభ్రాంతులకు గురిచేసి అరెస్టు చేస్తున్నామని.. అరెస్టు తప్పించుకునేందుకు మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని.. ఆ మేరకు మూడు లక్షల తన వద్ద నుండి దోచుకున్నారని నిందితుడు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. వ్యవహారంలో సదరు క్రైమ్...

• వివరాలు 2లో

ఇద్దరు పిల్లలు.. వివాహిత అదృశ్యం

: కేసు నమోదు
బేతంచర్ల జనవరి 10, ప్రభాతవార్త :
పట్టణంలో ని హనుమాన్ నగర్ చెందిన ప్రమీల అనే మహిళ తొమ్మిదవ తేదీన తన కుమారుడు ప్రభుదేవా కూతురు దర్శనలతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయిందని తల్లి బండారు విశాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర అప్ప శనివారం తెలిపారు. ఇంటి నుండి తొమ్మిదవ తేదీ వెళ్లిన మహిళల కోసం బంధువుల దగ్గర ఆరో తీసిన ఆచూకీ తెలియలేదని ఫిర్యాదుల పేర్కొన్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం..

: కర్నూలు ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :
ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ , డిఐజి , కర్నూలు ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

అందరి సమన్వయంతో వసంత పంచమిని వేడుకలను విజయవంతం చేయాలి

: భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

కొత్తపల్లె, జనవరి 10, ప్రభాతవార్తః

అన్నిశాఖల అధికారుల సమన్వయంతో వసంత పంచమికి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని నందికోట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య, శ్రీశైల దేవస్థాన ఈవో శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. జనవరి 23న జరిగే కొలనుభారతి క్షేత్రంలో జరిగే వసంత పంచమి ఏర్పాట్లపై అన్నిశాఖల అధికారి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం కొలనుభారతి క్షేత్రాన్ని దత్తత తీసుకున్న తరువాత మొదటి వసంత పంచమి వేడుకలు కావడంతో భక్తులు అధిక సఖ్యలో వస్తారన్నారు. వారికి ఎలాంటి అంతరాయం లేకుండా రోడ్డుకు ఇరువైపుల ఉండే ముళ్ళచెట్లను తొలగించాలన్నారు. అలాగే క్యూలైన్లు, మరుగు దొడ్లు, దస్తులు మార్చుకునేందుకు గదులు వంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకల్లో ఎటువంటి అపసృతి జరగకుండా అందరి సమన్వయంతో వేడుకలు నిర్వహించాలన్నారు. శివపురం చెంచుగూడెం నుంచి కొలనుభారతి ఆలయం వరకు రహదారి విషయంలో ఫారెస్టు అధికారుల అంక్షలతో అభివృద్ధిని అడ్డుకోరాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషిచేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో కొలనుభారతి ఆలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషిచేస్తున్నామన్నారు. అనంతరం కొలనుభారతి క్షేత్రానికి సంబంధించిన ఆలయ ఆస్తుల దస్త్రాలను శ్రీశైలం దేవస్థానం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఓ నాగజ్యోతి, తహశీల్దార్ ఉమా రాణి, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఆలయ చైర్మన వెంకటనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, కోక్లస్టర్ అమర్నాథ్‌యాదవ్, శ్రీశైలం దేవస్థాన ట్రస్ట్‌బోర్డు సభ్యులు రేఖాగౌడ్, భరద్వాజశర్మ, మురళీధర్, మాజీ మండల టీడీపీ కన్వీనర్ జె వెంకటరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి అయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలీసులే.. దోచుకున్నారు..!

(మొదటి పేజీ తరువాయి) : పార్టీ వారిపై.. క్రిమినల్ కేసు నమోదు చేశా అవకాశం కూడా ఉంది కానీ అలాంటిదేమీ చేయకుండా చివరకు సస్పెన్షన్ కూడా చేయకుండా సదరు పోలీసులను విఆర్ కు పంపించడం లాంటి చిన్నపాటి పనిష్మెంట్ ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నట్లు ఉన్నారు.

ఈ విషయం పై తాజాగా ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. క్రైమ్ పార్టీ పోలీసులు పోలీస్ స్టేషన్లో పాస్పోర్ట్ తీసుకుని హైదరాబాద్ కు వెళ్లి ఉంటారు. అక్కడ నిందితున్ని పట్టుకున్న వెంటనే తమ పోలీస్ స్టేషన్ కు లేదా తమపై అధికారికి సమాచారం ఇస్తారు. అంతేగాక నిందితుడిని హైదరాబాదులోని ఒక పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి అక్కడ అతని వేలిముద్రలు చెక్ చేశారు. వేలిముద్రలు చెక్ చేసిన పోలీస్ స్టేషన్ నుంచి కూడా కర్నూలు పోలీసులకు సమాచారం వచ్చే అవకాశం ఉంది. అంతేగాక నిందితున్ని కర్నూలుకు తీసుకువచ్చే ముందు పైఅధికారులకు సమాచారం ఇచ్చి బయలుదేరుతారు. ఇలా ప్రతి విషయంలోనూ ఉన్నతాధికారుల ప్రమేయం కచ్చితంగా ఉంటుందనడంలో సందేహం లేదు. ఉన్నతాధికారులకు సమాచారం ఉన్నప్పుడు ఈ నిందితున్ని అర్ధాంతరంగా వదిలేసినప్పుడు ఏం సమాచారం ఇచ్చి ఉంటారు. పోలీసులు తీసుకున్న డబ్బుకు న్యాయం చేస్తూ అతనిని వదిలేశారు. మరి ఈ విషయాన్ని వారి పైఅధికారులు ఎలా అంగీకరించారు. అంటే ఆ అధికారులకు సైతం ఇందులో భాగం ఉందా అనే ప్రశ్న వినిపిస్తుంది. మరి ఈ విషయంలో జిల్లా అధికారులు విచారణ చేస్తారా.. లేదా అనే విషయం ఆసక్తికరంగా మారింది. ఈ వ్యవహారంలో ఏఏ స్థాయి అధికారులు ఉన్నారు అనే విషయం పై విచారణ జరగాల్సి ఉంది. ఏది ఏమైనా ఈ విషయంలో పోలీస్ శాఖ ప్రతిష్ట బాగా దిగజారింది. ఉన్నతాధికారులు సరైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.

శ్రీవాణి హైస్కూల్ నందు ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

నందికొట్కూరు, జనవరి 10, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్ నందు శనివారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు, తల్లులకు రంగవళ్ళుల పోటీలు నిర్వహించారు. వేడుకలలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ ఎన్.హనుమంతరావు హాజరయ్యారు. విద్యార్థులు హరిదాసు వేషధారణ, గంగిరెద్దుల, సంక్రాంతి లక్ష్మి వంటి సాంస్కృతి కార్యక్రమాలు, భోగిమంటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సంధర్భంగా డైరెక్టర్ మాట్లాడుతు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం రంగవళ్ళుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జ్ విజయకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు అండగా ఉంటా..

నంద్యాల హాస్పటల్, జనవరి 10, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని క్రైస్తవులకు అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని ఏపి రాష్ట్ర క్రిస్టియన్ ప్రత్యేక ప్రతినిధి డా.విజయ్ కోడాలి తెలిపారు. శనివారం పట్టణ సెంట్రల్ వేర్‌హౌస్ సమీపాన ఉన్న బైబిల్ మిషన్ ధ్యాన మందిరం ఏఓ రెవరెండ్ బందెల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దైవసేవకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన దైవసేవకులకు నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం స్తానిక క్రిస్టియన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు జోసఫ్, ఫాస్టర్లు బెన్నిహీన్, పుటికెల సామేల్, స్వామిదాసు, విజయ్, కిరణ్, జేఏసీ సెం ట్రల్ కమిటీ సభ్యలు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ అనుమతి పొందిన విత్తనాలు శుద్ధిచేయాలి

నంద్యాల, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధిః

వ్యవసాయశాఖ అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే శుద్ధి చేయాలని జిల్లా వ్యసాయ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈతనిఖీల్లో భాగంగా శ్రీశ్రీ భారతీ సీడ్స్, న్యూ వెంకటేశ్వరసీడ్స్ వినాయక అగ్రో ఇండస్ట్రీస్‌లో పలు రిజిష్టర్‌లు, పత్రాలు కంపెనీల స్టాక్‌ను పరిశీలించడం జరిగింది. ఈసందర ్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయశాఖ అనుమతి పొందిన కంపెనీల పత్తి విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చేయాలన్నారు. ప్రతిగోడౌన్ యందు విత్తనాల నిల్వల స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని, కంపెనీల నుండి వచ్చిన పత్తి విత్తనాలు మరియు తిరిగి కంపెనీకి పంపె పత్తి విత్తనాల నిల్వలను కంపెనీవారిగా రిజిష్టర్ నిర్వహించాలన్నారు. పత్తివిత్తన శుద్ ్ధి కేంద్రాల యజమానులందరు పత్తి ప్రాసెసింగ్ చేసిన తరువాత వచ్చే వ్యర్థాలను ఈఏపీ ప్లాంట్ ద్వారా శుద్ధిచేయాలని తెలిపారు. ప్రతినెల శుద్ధి చేసిన విత్తనస్టాక్ నిల్వల రిపోర్టును కంపెనీల వారిగా మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారి ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారికి అందజేయాలన్నారు. అదేవిధంగా విత్తన చట్టం 1966కు అనుగుణంగా విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు వ్యాపారా లావాదేవిలు నిర్వహించాలని లేనియేడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

– ఏఈ రాజశేఖర్

రుద్రవరం, జనవరి 10, ప్రభాతవార్తః

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం సబ్‌స్టేషన్ కింద ఉన్న రైతులకు శనివారం శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల రుద్రవరం సబ్‌స్టేషన్‌లో మెయింటెన్స్ చేయలేదు కనుక 11న ఆదివారం రుద్రవరం సబ్‌స్టేషన్‌లో మెయింటెన్స్ పనులు చేస్తున్నామన్నారు. రైతులందరు గమనించి ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల విద్యుత్‌సప్లయి ఉండదు. ప్రజలందరు సహకరించాలని కోరారు. వ్యవసాయ రైతులకు ముఖ్య గమనిక రాత్రి 3 గంటల నుండి ఉదయం 9 గంటలకు త్రీఫేస్ సప్లయి ఉండబడును. మిగిలిన మూడు గంటల సప్లయి షట్‌డౌన్ పూర్తి అయిన తరువాత ఇవ్వబడునని తెలిపారు.

విజ్ఞాన మందిరం విద్యాలయలో ఘనంగా.. సంక్రాంతి ముందస్తు వేడుకలు

కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్త : మండల కేంద్రం సమీపంలో, విజ్ఞాన మందిరం విద్యాలయలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు సంబరాలు అత్యంత వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. సరోజమ్మ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం సాంప్రదాయ వస్త్రధారణలో అబ్బురపరిచేలా పాల్గొని భోగిమంటలు, ముగ్గుల పోటీలు, సంక్రాంతి పాటలు, హరిదాసు కీర్తనలతో సంక్రాంతి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. పండుగ ప్రాముఖ్యత వాటి సాంప్రదాయాలు విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈముందస్తు సంక్రాంతి సంబరాల ముఖ్యఉద్దేశమని సరోజమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అదేవిధంగా గాలిపటాలను ఎగురవేయించారు. అనంతరం అల్ప ఆహారం అందజేశారు.

నూతన ఎస్సై సురేష్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తుగ్గలి, జనవరి 10, ప్రభాతవార్త:

తుగ్గలి మండల పోలీసు స్టేషన్లో నూతన ఎస్సైగా భాధ్యతలు చేపట్టిన ఎస్సై నరేష్ ను శనివారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామకొండ వెంకటేశ్వర్లు మాదిగ, మండల అధ్యక్షుడు పులికొండ మాదిగ లు మర్యాద పూర్వకంగా కలుసుకొని పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. మండలంలో దళితులపై జరుగుతున్న దాడులనను అరికట్టాలని కోరడం జరిగిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగుకుండా అందరు సహరించాలని ఎస్సై తెలిపినట్లు వారు తెలిపారు.

కొలతల ప్రకారం పని చేస్తే కూలి గిట్టుబాటు

తుగ్గలి, జనవరి 10, ప్రభాతవార్త :

వేతనదారులు కొలతలు ప్రకారం పని చేస్తే కూలి గిట్టుబాటు అవుతుందని టిఏ చిన్న అంజి తెలిపారు. శనివారం మండల పరిదిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి మస్టర్లను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాధి హామీ పథకంలో పనులలో కూలీలు ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనిచేసి దినసరి కూలి పొందాలన్నారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్ అసిస్టెంట్ విశ్వనాథ్, నాగార్జున, రాముల సురేంద్ర, పూలకుంట లక్ష్మినారాయణ, యలమంచి శ్రీనువాసులు, మహేష్, నాగేం ద్ర, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దొర్వి లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి బీరువా విరాళం

రుద్రవరం, జనవరి 10, ప్రభాతవార్తః

రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీతీర ప్రాంతంలో పచ్చని పంట పొలాల మధ్యలో వెలసిన శ్రీదొర్విలక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి దాతలు బీరువాను విరాళంగా అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు గాంతి బండల శ్రీను తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన దూదేకుల దస్తగిరి, షమినా దంపతులు డబుల్ డోర్ బీరువాను దేవస్థానం సేవగా విరాళంగా అందజేశారన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని వారు కోరారు. శనివారం దొర్విచెంచులక్ష్మీనరసింహాస్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

పాలుట్ల రంగస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.10కోట్లు మంజూరు

వెల్దుర్తి, జనవరి 10, ప్రభాతవార్త :



మండలంలోని శ్రీరంగాపురం గ్రామ సమీపంలో కొండపై వెలసిన పాలుట్ల రంగస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.1.10కోట్ల రుపాయలు మంజూరు అయినట్లు తెదేపా నాయకులు చెర్లకొత్తూరు పుల్లయ్య, రామళ్లకోట శశి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు ఆలయ అధికారులు, గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో ఈ నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ నిధులతో మూడు అంతస్తుల రాజగోపురం, ఆళ్వార్లు మండపం, కళ్యాణమండపం, ధ్వజస్తంభం ప్రాకారం నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ మద్దిలేటి, ఇంజనీర్ రవి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ శివయ్యస్వామి ఆరాధనోత్సవాలు

గడివేముల, జనవరి 10, ప్రభాతవార్త;

మండలంలోని గని గ్రామంలో జీవ సమాధి అయిన శ్రీశ్రీశ్రీ శివయ్యస్వామి వారి ఆరాధనోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఘనంగా పూజలు చేసి దీప, ధూప నైవేద్యాలను గ్రామస్తులు సమర్పించారు. దాదాపు 500 మందికి అన్నదానం చేశారు. ఆలయ పూజారి సింహాద్రి గిరీష్‌కుమార్, మలిగె మనోహర్, మలిగె విజయ్, సదా శివానందరెడ్డి, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గిరీష్‌స్వామి మాట్లాడుతూ గని గ్రామస్తులందరికీ అంతా మంచి జరగాలని, పాడి పంట దినదినాభివృద్ధి చెందాలని శివయ్యస్వామిని కోరుతూ పూజలు నిర్వహించారు.

బొప్పాయి సాగులో సస్యరక్షణ చర్యలు

– ఉద్యానవన శాఖ అధికారి దస్తగిరి

రుద్రవరం, జనవరి 10, ప్రభాతవార్తః

బొప్పాయి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ఉద్యానవన అధికారి దస్తగిరి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రసు ్తతం బొప్పాయి ఐదారు నెలల వయసులో ఉండి పూత, పిందెదశలో ఉందన్నారు. భారీ వర్షాల వల్ల అధిక తేమ, తడి నేల మరియు అనేక శీలింధ్రాలు వేగంగా పెరగడం వల్ల వేరుకుళ్లు వ్యాప్తిచెందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వర్షాకాలంలో వేరుకుళ్లు తెగుళ్ళకు ప్రధాన కారణాలు వీటి నివారణకు ఫైటోతోరా, పైటిఎం వంటి, ప్యూశేరియం వంటి నేలల ద్వారా సంక్రమించే శీలింధ్రాల వల్ల కలుగుతుంది. వేరుతెగుళ్లను ఎలా నివారించాలి, నేల మరియు నీటి నిర్వహణ నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు ఆయన సూచనలు ఇచ్చారు. వేళ్లు బలహీనపరిచే రసాయన ఎరువుల (నత్రజని) అధిక వాడకాన్ని నివారించాలనాను. ఫంగస్ నియంత్రణకు తగినటువంటి శీలింధ్రనాశకాలను ఉపయోగించాలన్నారు. పొలం నుండి వ్యాధిగ్రస్తులైన మొక్కల అవశేషాలను తొలగించాలన్నారు. అసాధార లక్షణాల కోసం మొక్కలను క్రమం తప్పకుండా రైతులు పర్యవేక్షించాలని ఆయన తెలిపారు.

విశ్వహిందూ పరిషత్‌లో కార్యకర్తలకు సమర్పణాభావం, నిబద్ధత అవసరం

– ఏపీ, తెలంగాణ కార్యదర్శి తనికేళ్ళ సత్యరవికుమార్

కర్నూలు విద్య, జనవరి 10, ప్రభాతవార్తః విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర సమావేశాన్ని నేడు రేపు కర్నూలు నగరం సమీపంలోని కెవి సుబ్బారెడ్డి సాంకేతిక కళాశాలలో ఘనంగా ప్రారంభించబడ్డాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌కార్యదర్శి తనికేళ్ళ సత్య రవికుమార్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే మనం పూర్తిగా నిబద్ధతతో సమర్పనాభావంతో పనిచేయాలి. దీని ద్వారా సంస్థ సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్వాత్మానందస్వామి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాళిగి వ్యాస్ రాజ్, మురళమ్మ, రెండు రాష్ట్రాల భజరంగ్‌దల్ కన్వీనర్ వీర కుమార్‌స్వామి, కేంద్రీయ గో రక్ష కో కన్వీనర్ అకారపు కేశవరాజు, సహకార్యదర్శి కోటేశ్వర్‌రావు, ప్రాణేష్, కోశాధికారి సందడి మహేశ్వర్, సహకోశాధికారి గూడా సుబ్రమణ్యం, విశేష సంపర్క కన్వీనర్ ప్రతాపరెడ్డి, ప్రచార ప్రసార విభాగం కన్వీనర్ మాళిగి భానుప్రకాష్, 16 జిల్లాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మూడురోజుల పాటు సాంప్రదాయాల పండుగ

మహానంది, జనవరి 10, ప్రభాతవార్తః

సంక్రాంతి పండుగ సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రంలో మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగను నిర్వహిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పంటచేతిక వచ్చిన కాలంలో సంస్కృతిని తెలిపేలా చేసుకునే పండుగ సంక్రాంతి అన్నారు. ప్రస్తుత పరిసి ్తతుల్లో సాంప్రదాయాలను చాలమంది నేటితరం వారు తెలుసుకునేలా క్షేత్రంలో నిర్వహిస్తామని తెలిపారు. 14న భోగి పండుగ సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు భోగిపండ్ల ఉత్సవం జరుపబడుని తెలిపారు. సమీప గ్రామ తల్లిదండ్రులు చిన్నారులను తీసుకురావాలని కోరారు. 15న శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర వ్హించడం జరుగుతుందన్నారు. 16న కనుమ సందర్భంగా దేవస్థానం గోశాలలో పశువులకు ప్రత్యేక పూజలు, సాయంత్రం పార్వేట నిర్వహించనున్నట్లు తెలిపారు. వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతుశర్మ, ఏఈవో మధు పాల్గొన్నారు.

కలుగోట్ల గ్రామానికి హోమియో వైద్యశాలను ఇవ్వండి – సర్పంచ్ మద్దిలేటి

వెల్దుర్తి, జనవరి 10, ప్రభాతవార్త :

మండలంలోని కలుగోట్ల గ్రామానికి 1960 నుంచి ఉన్న హోమియోవైద్యశాలను వెల్దుర్తికి మార్చారని తిరిగి మా గ్రామానికే మార్చాలని ఆ గ్రామసర్పంచ్ మద్దిలేటి డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ తమ గ్రామం చుట్టూ ఉన్న గ్రామాల వారికి ఈ హోమియోవైద్యశాల నుంచి చాలా సేవలు అందేవన్నారు. మా గ్రామంలో గతంలో ఉన్న ఆసుపత్రిని తిరిగి మా గ్రామానికి మార్చాలని కోరుతూ చాలా కాలంగా పోరాడుతున్నామన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారైన శేఖర్‌రాజును పాత్రికేయులు వివరణ కోరగా గ్రామస్తులు వ్రాత పూర్వకంగా విన్నవిస్తే ఉన్నతాధికారులకు నివేదించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

మినీగోకులంతో రైతులకు లాభాలు

చాగలమర్రి, జనవరి 10, ప్రభాతవార్తః

మినీ గోకులంతోనే రైతులకు అధిక లాభాలు కలుగుతాయని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష పేర్కొన్నారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని పాత గోపల్లె రస్తాలో పాడిరైతు నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును ప్రారంభించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్నిరకాలుగా అండగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశం ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మాంసాభివృద్ధి డైరెక్టర్ ముల్లా అజీం, 4వ ఎంపీటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు, వార్డు మెంబరు మౌలాలి, నాగూర్, టైలర్ ఖాదర్, మహమ్మద్ గౌస్, బారిక్ చామల్, రాజేష్, అమీర్, మాబాషా, మహాబూబ్ షరిఫ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను స్నేహపూర్వకంగా స్వాగతించాలి - తెదేపా

వెల్దుర్తి, జనవరి 10, ప్రభాతవార్త : పోటీలను క్రీడాకారులు స్నేహపూర్వకంగా స్వాగతించాలని జిల్లా తెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో బిఎస్ఎస్ఆర్ యూత్ సారధ్యంలో జిల్లాస్థాయి సూపర్8 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం ఆయన కీర్తిశేషులు బొమ్మన శివశంకర్‌రెడ్డి కుమారుడు వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, బోగోలు సర్పంచ్ అమర్ నాథ్‌గౌడ్, నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా బొమ్మన శివశంకర్‌రెడ్డి చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మొదటగా పాత్రికేయులు,తెదేపా నాయకులు స్నేహపూర్వకంగా క్రికెట్ ఆడారు.ఈ పోటీలలో తెదేపా నాయకులు 17 పరుగుల తేడాతో విజయం సాధించారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ కీర్తిశేషులు తెదేపా సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. మొదటి బహుమతి రూ.20,016, రెండో బహుమతి రూ.10,016 రుపాయలు విజేతలకు అందజేస్తున్నామని దాతలు వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత రెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు టి.ఇ.బలరాం గౌడ్, రామళ్లకోట తెదేపా నాయకులు రామక్రిష్ణ ఆచారి తెలిపారు. తెదేపా నాయకులు మురసాని వెంకటేశ్వరరెడ్డి,బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్, బజారు, రామచంద్ర నాయుడు, కోదండపాణి, రామచంద్రుడు, మురళిరెడ్డి, సూరి, రాంబాబు, అభి పాల్గొన్నారు.

ప్రతిరైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

– ఎఓ మురళీధర్

పగిడ్యాల, జనవరి 10, ప్రభాతవార్త : పగిడ్యాల మండల పరిధిలోని ప్రతి రైతన్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనీ మండల వ్యవసాయశాఖ అధికారి డి.మురళీధర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ వుంటేనే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అందుతాయన్నారు. ప్రతి రైతన్న రబీసీజన్ లో వేసిన పంటలకు పంట నమోదు చేయించుకోవాలనా న్నారు. పంటనమోదు చేసుకొనుటకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు సంబంధిత రైతు సేవకేంద్రాలకు వెళ్లి చేయించు కోవాలన్నారు. రైతు సేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతన్నకు 11అంకెలతో కూడిన రైతు విశిష్ట సంఖ్యను పొందాలన్నారు. భవిషత్తులో రైతు విశిష్ట సంఖ్య కలిగిఉన్న రైతులకు మాత్రమే వ్యావసాయశాఖ ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్, ఇతర సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ మండల వ్యవసాయశాఖ అధికారి డి.మురళీధర్ కోరారు.

ఇంటి పన్ను చెల్లించి అన్‌లైన్‌లో రసీదు పొందవచ్చు

– డిప్యూటీ ఎంపిడిఓ రహీం

పగిడ్యాల, జనవరి 10, ప్రభాతవార్త : ఇంటి యజమానులు ఇంటిపన్ను కొళ్ళాయి పన్ను చెలి ంచి ఆన్‌లైన్‌లో రసీదు పొందవచ్చనీ డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ హ్యాడ్ మైకు ద్వారా ఆయా గ్రామాలలోని వీదులలో ఇంటి యజమానులకు తెలియజేస్తున్నామనీ 2025-26 ఆర్థికసంవత్సరానికి ఇంటిపన్నులు, కొళ్ళాయి పన్నులు ఆన్‌లైన్ చేయడమైనదన్నారు. ఇంటి యజమానులు పన్నులు చెల్లించి ఆన్‌లైన్ రసీదు పొందవచ్చాను. పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో శనివారం హ్యాడ్ మైకు ద్వారా గ్రామంలోని వీదులలో పంచాయతీ కార్యదర్శి కాశీం ఆధ్వర్యంలో ప్రచారం చేయించామన్నారు. పన్నులు చెల్లించుటకు ఆయా గ్రామాల సచివాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. శనివారం, ఆదివారం రెండు రోజులు ఇంటి పన్నులు చెల్లించి ఆన్‌లైన్ ద్వారా రసీదుపొందాలనీ డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం కోరారు.

ఘనంగా రావూస్ ఫెస్ట్ డే వేడుకలు

: రావూస్ అంటే మా ఊరు మా ఇల్లు : సీఈఓ తిరుమలరెడ్డి..

ఎమ్మిగనూరు, జనవరి 10 , ప్రభాతవార్త: స్థానిక పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ నందు రావూస్ డిగ్రీ కళాశాలలో చదివే ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి అధ్యక్షతన శనివారం ఫెస్ట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రావూస్ వ్యవస్థాపకులు కీ.శే శ్రీ బూదురు వీరారెడ్డి చిత్రపటానికి కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ శ్రీమతి సుజనారెడ్డి, ప్రిన్సిపల్ ఇర్ఫాన్, అధ్యాపక బృందం కలసి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ ఫెస్ట్ డే వేడుకలను ఉద్దేశించి కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనా రెడ్డిలు మాట్లాడుతూ రావూస్ అంటే మా ఊరు మా ఇల్లులా ఉంటుందని అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్య అనేది సామజిక సేవే గాని వ్యాపారం కాదని స్పష్టం చేశారు. విద్యాబ్యాస దశలో డిగ్రీ కోర్స్ అతిప్రాముఖ్యమైనది,ఈ దశలో ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుడదు. ప్రతి విద్యార్థి కష్టపడేతత్వం, క్రమశిక్షణతో పాటు వినయ విధేయతలు అలవర్చుకొని ముందుకెళ్లాలని హితువు పలికారు. అలాగే ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహించి కళాశాలలో చదివే విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే విద్యతోపాటు శారీరక మరియు మానసిక ఉల్లాసం కోసం క్రీడలకు కూడా ప్రాధాన్యతిస్తున్నామని కావున ప్రతి విద్యార్థి క్రీడల్లో కూడా రాణించి జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో జరగబోయే వివిధ క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. రావూస్ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి విద్యతో పాటు క్రమశిక్షణ మరియు నైతిక విలువలు అలవర్చుకునే విధంగా తీర్చిదిద్దుతున్న కళాశాల అధ్యాపకులను సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనారెడ్డి అభినందించారు. విద్య సామాజిక సేవఅని చాటి చెప్పిన సీఈఓ తిరుమలరెడ్డిని, సిఓఓ సుజనా రెడ్డిలను విద్యా సామాజిక సేవను గుర్తించి కళాశాల అధ్యాపక బృందం దంపతులిద్దరిని శాలువా మరియు పూలదండతో సన్మానించారు. అలాగే క్రీడాపోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ ఫెస్ట్ డే వేడుకలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రామ్ ఇంచార్జి విజయ్ కుమార్, సీనియర్ అధ్యాపకులు గోరంట్ల, వెంకటేశ్వర్లు, పాలరాజ్, నూరిల్లా, నరసింహులు, విజయ్ రాజ్, వీరేష్, సోమేష్, వీరేష్, ధనుంజయ, గోవింద్, శృతిప్రియా, సురేఖ, జ్యోతి, రాణి, అధ్యాపకేత సిబ్బంది విద్యా రెడ్డి, మారెన్న, శశికళ తో పాటు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఫెస్ట్ డే వేడుకలను విజయవంతం చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

– సీఐ వేణుగోపాల్

దేవనకొండ, జనవరి 10, ప్రభాతవార్త; అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని దేవనకొండ సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. శనివారం స్థానిక కార్యాలయంలో సీఐ విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక అక్రమ మద్యం, నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట తదితర వాటికి పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఎవరైనా గొడవలు సృష్టించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు రౌడీ షీటర్‌లకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి నడవడికలను గమనిస్తున్నామన్నారు. వారిలో మార్పు రాకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

శర వేగంగా స్వచ్ఛ సంక్రాంతి పనులు

పత్తికొండ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఆగమేగాలతో అతివేగంగా పనులు పనులు నిర్వహిస్తున్నారు. శనివారం మండల పరిధిలోని పెండ్లి మాన్ తాండ గ్రామం నందు డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు ఆధ్వర్యంలో రోడ్లకు ట్రాక్టర్లతో మట్టి తోలించి, రోడ్లు చదును చేశారు.మండల పరిధిలోని చందోలి గ్రామ పంచాయతీ మజార గ్రామమైన దేవ కుంట నందు మారెమ్మ దేవాలయానికి వెళ్లే రహదారి వెంట జెసిబి ద్వారా ముళ్ళ కంపలు తొలగించి దారి ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పత్తికొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టబ్లుఎంసి వద్ద ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద చెట్లు నాటడానికి గుంతలు తవ్వించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు భాష, గోవర్ధన్ పాల్గొన్నారు

ఎలక్ట్రికల్ షాపులో అగ్ని ప్రమాదము

నంద్యాల, జనవరి 10, ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల పట్టణంలోని శ్రీనివాససెంటరులో ఉన్న సహస్ర ఎంటర్‌ప్రైజెస్ పక్కన ఉన్న ఎలక్ట్రికల్ షాపు నందు బారీ అగ్ని ప్రమాదము జరిగింది. దీనికి కారణము షాట్ సర్కిట్ అని తెలుస్తోంది. అయితే వెంటనే అగ్నిమాసక దళాలు రంగ ప్రవేషము చేసి అగ్నిఇని అర్పారు. గుర్తు తెలియని వ్యక్తులు బాలాజీ కాంపెల్లక్స్ సంకల్ప పాఠశాల సమీపములో నిర్మాణము సాగుతున్న ఒక టీస్టాల్‌ను జేసిపితో కూల్చారు. అందరు నిద్రిస్తున్న సమయంలో కూల్చినట్లు తెలుస్తోంది. అసలు నంద్యాలో ఏమి జరుగుతోంది.

గోమాతలను తీసుకెళ్లడం చట్టరీత్యా నేరం

– బీజేపీ పార్టీ పత్తికొండ అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు

మద్దికెర, జనవరి 10, ప్రభాతార్త; మద్దికెరలోని సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి చెందిన గోశాలలో ఉన్న ఆవుల (గోమాతలు) ను తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమని, దుండగులను వెంటనే పట్టుకుని శిక్షించాలని బీజేపీ పార్టీ పత్తికొండ అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు అన్నారు. శనివారం ఎస్ఐ హరితను కలిసి వినతి పత్రం అందించారు. గోమాతలను ఎత్తుకెళ్లిన వారిని ఎంతటివారైనా వదిలిపెట్టరాదన్నారు. కఠినంగా శిక్షించాలని ఎస్ఐను కోరారు. బీజేపీ నాయకులు, స్టేట్ కౌన్సెలింగ్ మెంబర్ పూనా, పత్తికొండ బీజేపీ మండలాధ్యక్షుడు కరణం నరేష్, జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, విజయ్‌ప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు..

: ఒకచోట రూ.16,450, మరోచోట రూ.7,480లు స్వాధీనం.. : మొత్తం 11 మంది అరెస్ట్..

కోసిగి, జనవరి 10, ప్రభాతవార్త : కోసిగి ప్రాంతంలో పేట్రేగిపోతున్న పేకాటను అరికట్టేందుకు పోలీసుల ఎంతగా ప్రయత్నం చేసినా అది సరైన ఫలితంను ఇవ్వలేదు.. దీంతో ఇటీవల కోసిగి పోలీసుస్టేషన్‌కు కొత్తగా వచ్చిన ఎస్ఐ రమేష్‌రెడ్డి దీనిని ఛాలెంజీగా తీసుకున్నాడు..కోసిగి చుట్టు ఉంటున్న కొండల్లో ఈ పేటాకరాయుళ్లు స్థావరాలను ఏర్పాటు చేసుకుని పేకాటను ఆడుతున్నట్లు తెలుసుకున్నాడు..దీంతో తన సిబ్బందిని పురమాయించాడు..కొండలను ఎక్కెందుకు సాహసం చేసే వారిని ఎంపిక చేసుకుని పేకాట స్థావరాలపై నిఘా ఏర్పాటు చేసాడు.. ఈ నేపథ్యంలో తిమ్మప్ప కొండలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు ఎస్ఐ రమేష్‌రెడ్డి తన సిబ్బందితో వెళ్లారు..చుట్టూ నిఘా ఉంచి ఒక్కసారిగా దాడి చేయడంతో అక్కడ సుమారు 6 మంది పేకాట రాయుళ్లు పట్టుబడ్డారు..వీరి నుండి దాదాపుగా రూ. 16,450ల నగదును స్వాధీనం చేసుకుని వారు ఆడుతున్న పేకముక్కలను సీజ్ చేసి వారిని అరెస్ట్ చేసారు.. అయితే ఇది తెలుసుకున్న మరో పేకాట గ్యాంగ్ తమ స్థావరంను పక్కనే ఉన్న మరో కొండ బసవన్న కొండకు మార్చారు..ఇక్కడ వారు పేకాటను ఆడుతూ తమ స్థావరాలను ఏర్పాటు చేసుకుని మూడు ముక్కలు, ఆరు జోకర్లుగా ఈ పేకాటా జరుగుతోంది.. ఈ విషయం కూడా తెలుసుకున్న ఎస్ఐ రమేష్‌రెడ్డి చాకచక్యంగా తమ సిబ్బందితో కలసి వారిపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు..వీరి నుండి రూ.7,480ల నగదు స్వాధీనం చేసుకుని పేకాట ఆడుతున్న 5 గురిని అరెస్ట్ చేయడం జరిగింది..కాగా వీరందరిని కోర్టుకు హాజరు పరిచి మొత్తం పేకాట సొమ్ము 23,970లను కోర్టుకు సమర్పించారు..ఈ దాడుల విషయంలో తనకు సహకరించిన పోలీసు సిబ్బందిని ఎస్ఐ రమేష్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు..ఏదీ ఏమైనా పేకాటపై ఉక్కుపాదం మోసి దానిని సమూలంగా నిర్మూలించేందుకు ఎస్ఐ కంకణం కట్టుకున్నారని తెలుస్తోంది.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మంత్రాలయం, జనవరి 10, ప్రభాతవార్త;

మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున అన్నారు. శనివారం మండలంలోని చిలకలడోణ గ్రామంలో రోడ్డు భద్రతా నియామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు వాహనం నడిపే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. అతివేగంతో వాహనం నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరమన్నారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సు తప్పకుండా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. కావునా ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.

దేవుని మందసము అత్యంత పవిత్రమైనది

– కర్నూలు కతోలిక పీఠాధిపతులు గోరంట్ల జ్వాన్నేష్

ఆదోనిలీగల్, జనవరి 10, ప్రభాతవార్త; దేవాలయంలో దేవుని మందసము అత్యంత పవిత్రమైనదని, విశ్వాసం కలిగి ప్రతిఒక్కరూ నడుచుకోవాల్సిన అవసరం ఉందని కర్నూలు కతోలిక పీఠాధిపతులు ఘన, గోరంట్ల జ్వాన్నేష్ పేర్కొన్నారు. శనివారం ఆదోని పట్టణంలోని మందగిరి బాలయేసు కతోలిక చర్చిలో ఇటీవల నూతనంగా నిర్మించిన దివ్య మందసమును ఆయన ప్రారంభించారు. విచారణ గురువు, డీన్ రెవరెండ్ ఫాదర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ముందుగా కతోలిక పీఠాధిపతులకు చర్చి గేటు ప్రాంగణం నుంచి లోపలి వరకు ఘనంగా స్వాగతం పలికి అనంతరం పీఠాధిపతులు దివ్య మందసాన్ని ఆశీర్వదించి ప్రారంభించారు. మానవాళి మనుగడ సాగించాలంటే దేవుని యెడల విశ్వాసం, విధేయత భక్తి అవసరమన్నారు. ఈ భూమి మీద ఉన్న ప్రపంచ మానవాళి దేవుని యెడల ఆధ్యాత్మిక శక్తి కలిగి జీవించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ మానవాళి పాప విముక్తి కోసం దేవాదిదేవుడు తన కుమారుడైన ఏసుక్రీస్తును ఈ లోకానికి పంపడం జరిగిందన్నారు. ప్రేమ, సంతోషం, శాంతి, సమాధానం కావాలంటే దేవుని సన్నిధి కీలకమైన సన్నిధి అన్నారు. గురువులు, కన్యస్త్రీలు, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

– ఇచ్చిన మాటకు కట్టుబడిన గొప్ప నాయకుడు సీఎం చంద్రబాబు

– టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్

దేవనకొండ, జనవరి 10, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమవుతుందని, ఇచ్చిన మాటకు కట్టుబడిన గొప్ప నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు అని టీడీపీ దేవనకొండ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి 16 వేల వరకు ఉపాధ్యాయులను నియమించడం జరిగిందన్నారు. తల్లికి వందనం పథకం అమలు చేసి తల్లుల ఖాతాల్లో నిధులను జమ చేసి, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేశాడన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాడన్నారు. గ్రామాల్లో రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నాడన్నారు. వచ్చే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

బీవీ కబడ్డీ విజేతకు బహుమతి ప్రధానం చేసిన బుగిడే నాగరాజు

ఎమ్మిగనూరు, జనవరి 10 ప్రభాతవార్త : ఎమ్మిగనూరు శ్రీ శ్రీ శ్రీనీలకంటేశ్వర స్వామి రథోత్సవ సందర్భంగా జరిగిన కబడ్డీ పోటీలలో కబడ్డీ విజేతకు బహుమతి ప్రధానం చేసిన బుగిడే నాగరాజు. అంతరాష్ట్ర కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహిళా కబడ్డీ పోటీలలో మూడో స్థానంలో నిలిచిన తాడిపత్రి సాయి చైతన్య అకాడమీ జట్టుకు 22,222 ను బుగిడే నాగరాజు అందజేశారు. నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ క్రీడలకు కొదవ ఉండదని ఇలాంటి ప్రోత్సహం వల్ల ఎంతమంది క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు, క్రీడల కోసం తన వంతు ఎల్లప్పుడూ అందరికి అందుబాటులో ప్రోత్సాహం అందిస్తానని బుగిడే నాగరాజు తెలిపారు.

అనాధలకు నిత్యవసర సరుకులు పంపిణీ

: డాక్టర్ శంకర్ శర్మ.

కర్నూలు సీటీ, జనవరి 10, ప్రభాతవార్త : కర్నూలు కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ సీనియర్ వైద్యులు శంకర్ శర్మ మానవత్వాన్ని చాటుకున్నారు. కర్నూలు సమీపంలోని జీ. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వద్దనున్న కృప వృద్ధుల అనాధశ్రమంలో 50 మంది వృద్ధులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వృద్ధులకు తనవంతు సహాయం అందించానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ధనవంతులు పేదవారికి తగినంత సహాయ సహకారాలు అందించాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. వృద్ధులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న తనవంతు సహాయం అందిస్తానారు. చలిఎక్కువగా ఉన్నందున గతనెలలో కృప వృద్ధాశ్రమం లోని వృద్ధులకు దుపట్లు పంపిణీ చేశామన్నారు. తనను ప్రోత్సహిస్తున్న మీడియా వారికి డాక్టర్. శంకర్ శర్మ ధన్యవాదాలు తెలిపారు. కృప వృద్ధాశ్రమ నిర్వాహకుడు అబ్రహం పాల్గొన్నారు.

మానవీయ కోణాన్ని ఆవిష్కరించే ఆహానికి ఆవల కథలు

కర్నూలు సీటీ, జనవరి 10, ప్రభాతవార్త : ప్రముఖ రచయిత జి ఉమామహేశ్వర్ రాసిన ఆహానికి ఆవల కథలు సమాజంలో మార్పును కోరుకుంటాయని, మధ్యతరగతి కుటుంబాల్లో సాగే సున్నితమైన మానవ సంబంధాలు విలువలు ఈ కథల్లో ఉంటాయని మానవీయ కోణాన్ని ఆవిష్కరిస్తాయని వక్తలు అన్నారు. శనివారం ఉదయం నగరంలోని పింగళి సూరన తెలుగు తోటలో కథా సమయం ఆధ్వర్యంలో ఆహానికి ఆవల పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభకు అధ్యక్షులుగా సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ వ్యవహరించారు. పుస్తకాన్ని ప్రముఖ కథారచయిత్రి వి. ప్రతిమ ఆవిష్కరించారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ కథలో చెప్పాల్సిన దానికంటే కథ తక్కువ చెప్పడం, సంఘటనకు సంబంధించి రాసేటప్పుడు వివరం ఎక్కువగా వివరాలు ఎక్కువగా ఉండకుండా రాయడం కథా శిల్పంలో భాగమని అన్నారు. ఈ కథ సంపుటిలోని మూడు కథలను రచయిత్రి డాక్టర్ కర్ణాటి చంద్రమోళిని పరిచయం చేస్తూ తెలుగు కథ సాహిత్యంలో ఆహానికి ఆవల అనే కథ అత్త కోడల మధ్య సాగే చిన్న సంఘర్షణగా కనిపించినప్పటికీ అది మధ్యతరగతి కుటుంబాలనే ప్రభావితం చేస్తుందని అన్నారు. ప్రముఖ కవి వెంకటకృష్ణ ఈ కథలను మూల్యాంకనం చేస్తూ సాంకేతికతలో మనిషి సాగించే ప్రయాణం, ప్రయాణం తాలూకు ఘర్షణలు పలు రకాల శిల్ప నిర్మాణాలు వైవిధ్యంగా ఉంటాయని అన్నారు. ఆహానికి ఆవల కథలను కథా రచయిత ఇనాయతుల్లా సమీక్షిస్తూ ఈ సంపుటిలోని కథలు కొన్ని హాస్య ప్రధానంగా ఉన్నాయని అందులోనూ నైతిక మానవతా విలువలు దాగి ఉన్నాయని అన్నారు. రచయిత స్పందనగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ మధ్యతరగతి జీవితాల అంతర్మధనాన్ని కథలుగా రాసే ప్రయత్నం చేశానని అన్నారు. ఈ కథలు మధ్యతరగతి జీవితాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని అన్నారు. ప్రముఖ కథారచయిత మారుతి పౌరోహితం ప్రారంభించగా వందన సమర్పణ తెలుగు వెంకటేష్ చేశారు. ప్రముఖ కథా రచయిత డాక్టర్ కోటకొండ మనోహర్, ఎస్ డి వి అజీజ్, డాక్టర్ ఎం హరి కిషన్, డాక్టర్ వి పోతన, అవిజ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ సుభాషిణి, తెలుగు భాషా వికాస ఉద్యమం నాయకులు జెఎస్ఆర్కే శర్మ, సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల చక్రపాణి యాదవ్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ ఉచ్చప్పతాత 62వ ఆరాధన మహోత్సవాలు

హాలహర్వి, జనవరి 10, ప్రభాతవార్త; మండలంలోని నిట్రవట్టి గ్రామంలో వెలిసిన శ్రీ ఉచ్చప్పతాత ఆరాధన వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించున్నారు. గంగిపూజ, నందికోలు ఉత్సవాల్లో భాగంగా సాంప్రదాయబద్ధంగా గంగిపూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో సేవ కన్నుల పండువగా సాగింది. కళాకారుల విన్యాసాలు, డప్పు వాయిధ్యాల నడుమ నందికోలు ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి ఆరాధనను పురస్కరించుకుని గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉచ్చప్పతాత నామస్మరణతో నిట్రవట్టి గ్రామం మార్మోగింది. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

శబరిమలైకు బయలుదేరిన అయ్యప్పస్వాములు

గడివేముల, జనవరి 10, ప్రభాతవార్త; గడివేముల శివాలయం నుంచి శనివారంనాడు అయ్యప్పస్వాములు ఇరుముడి కట్టుకుని కేరళ రాష్ట్రంలోని శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. గురుస్వాములు అయ్యప్పస్వాములకు ఇరుముడి కట్టారు. గ్రామంలోని అన్ని దేవాలయాలను దర్శించి కొబ్బరికాయలు సమర్పించి గ్రామ పురవీధులగుండా అయ్యప్ప నామస్మరణతో శివస్వాములు భజన పాటలతో శబరిమలకు అయ

పొగాకు రైతు నడ్డి విడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

: సిగరెట్ పై భారీగా జిఎస్టి పెంపు...
: పొగాకు రైతుల సమస్యను తీర్చడంటూ
: నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి ఓర్వకల్లు, మిడుతూరు మండలాల రైతుల వినతి...

కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్తః

సిగరెట్ పై భారీగా జిఎస్టి పెంపు విధానం పొగాకు రైతుల నడ్డి విడుస్తుందని... ఓర్వకల్లు, మిడ్తురు మండలాల రైతాంగం ఆవేదనను వెల్లుబుచ్చింది. ఈ మేరకు వారు శుక్రవారం తమ సమస్యలపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా మండలాల రైతులు మాట్లాడుతూ..భారీగా పెంచిన సిగరెట్ పన్ను పొగాకు రైతులపాలిట శాపంగా మారిందన్నారు మరియు అక్రమ రవాణా చేసే సిగరెట్ల దందా పెరుగుతుందని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇంత పెద్ద సిగరెట్ పన్ను పెంపు, భారతదేశంలో ఇంతకు ముందెన్నడూ జరగలేదన్నారు.పన్ను పెరుగుదల దాదాపు 60 శాతంగా ఉంది.ఇది ఆకస్మిక షాక్,ఇది భారతీయ పొగాకు (సిగరెట్లలో ఉపయోగించే) రైతులను నేరుగా శిక్షిస్తుందని వారు తెలిపారు. అక్రమ రవాణా చేసిన సిగరెట్లు చౌకగా ఉంటాయి,మరియు భారతీయ పొగాకును ఉపయోగించవు ఇతర దేశాల పొగాకు రైతులకు ప్రయోజనం చేకూరుతుంది తప్ప మన రైతులకు ఒరిగేదేమీ లేదని రైతులు పేర్కొన్నారు. పొగాకు రైతులను విచ్ఛిన్నం చేసే అత్యంత చెత్త పన్ను ఇది. రైతులు మట్టిలో వేసిన వాటిని కూడా తిరిగి పొందలేరు. ఇది పన్ను కాదు ఇది శిక్ష అన్నారు.ఈ పన్ను పెంపు రైతు పండించిన పొగాకు ధరలను పాతాళం లోకి నెట్టి వేస్తుంది.మేము ఈ కథను ఇంతకు ముందు చూశాము.2014లో పన్నులు పెరగడంతో పొగాకు ధరలు పడిపోయాయి.ఆ సమయంలో 22 పన్ను పెరుగుదల కారణంగా, పరిశ్రమ నుండి తక్కువ డిమాండ్ కారణంగా పొగాకు ధర కిలోకు 2030 తగ్గిందని తెలిపారు.ఇది రైతులకు భారీ నష్టం. నేడు, రైతులు కిలోకు సుమారు రూ.150 పొందుతున్నారు.ఈ పన్ను పెంపుతో, ధరలు కిలోకు 2030 రూపాయలు తగ్గే అవకాశం ఉంది. మా సాగు ఖర్చు కిలోకు దాదాపు ..120. దీని

అర్థం:రైతులు తమ ప్రాథమిక ఖర్చులను తిరిగి పొందలేరన్నారు. ఇలా ఉంటే చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడతారు, రైతులకు వర్షాధారం కింద పండే పంటల్లో మంచి లాభాదాయకంగా ఉన్న పంట పొగాకు పంట. ఈ పొగాకు పంట వల్ల ఎన్నో వేల కుటుంబాలకి ఉపాధి కూడా ఉందని రైతులు పేర్కొన్నారు .ఈ సమస్యపై కేంద్రం తక్షణమే స్పందించి పన్ను పెంపును నిలుపుదల చేయాలని, రైతులను ఆదుకోవాలని వారు ఎంపీ బైరెడ్డి శబరి గారిని కోరారు. వెంటనే స్పందించిన ఎంపీ బైరెడ్డి శబరి గారు పొగాకు రైతుల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి గారికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మైపర్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో.. స్వచ్ఛసేవ

కర్నూలు విద్య, జనవరి 10, ప్రభాతవార్తః

కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా స్వచ్ఛ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఉయ్యలవాడ నరసింహరెడ్డి సర్కిల్‌కి దగ్గరలో ఉన్నటువంటి చెత్త చేదారాన్ని శుభ్రపరిచి కాల్వలను శుభ్రపరిచి పరిశుభ్రత పట్ల నిబద్ధతను చాటుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రతివిద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా శుభ్రపరచడానికి పాల్గొనడం ఎంతో మంచి విషయమని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కాసర్ల సురేష్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచినప్పుడు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావలని ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండడం ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఆర్‌సీ బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ భాస్కర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

మాల ధారణతో భక్తులు దేవుని తత్వాన్ని అనుసరిస్తారు.

పత్తికొండ రూరల్ జనవరి 10 ప్రభాతవార్త :

అయ్యప్పమాల, శివమాల ధరించే భక్తులు శుభ్రత, సాత్వికాహారం, సత్యవాక్యం కలిగి దేవుని తత్వాన్ని కలిగి ఉంటారని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. ఆదివారం స్థానిక తేరూ బజార్లోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు పత్తికొండ ఎంపీపీ నారాయణ దాసు ఆధ్వర్యంలో అయ్యప్ప మాల, శివమాల ధరించిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాల వేసిన భక్తులు పేద,ధనిక అనే భేదం లేకుండా అందరినీ స్వాములుగా భావిస్తామన్నారు. మాల ధరించిన భక్తులు కోరికలు కోపం అహంకారాన్ని నియంత్రించి భగవంతునిపై ఏకాగ్రత పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు శ్రీరంగడు,బనగాని శ్రీను,నాగరాజు, గోపాలు, కోటి తదితరులు పాల్గొన్నారు

కర్నూలు జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కర్నూలు, అర్బన్ జనవరి 10 ప్రభాతవార్త :

కర్నూలు జిల్లాలో రైతులకు ప్రభుత్వ మద్దతు ధర కల్పించే లక్ష్యంతో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కేంద్ర సంస్థ ఎన్.సి.సి.ఎఫ్. సహకారంతో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ రాజు, తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా 25 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, వాటికి అనుసంధానంగా 350 రైతు సేవా కేంద్రాలను కూడా ప్రారంభించారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో ప్రభుత్వ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. తేమ శాతం 12 లోపు, ఇతర వ్యర్థ పదార్థాలు 2 శాతం లోపు, ఇతర తినదగిన గింజలు 1 శాతం లోపు, ఇతర పంట గింజలు 3 శాతం లోపు ఉండాలి. అలాగే దెబ్బతిన్న గింజలు, పూర్తిగా తయారుకాని లేదా ముతక గింజలు, పాక్షికంగా దెబ్బతిన్న రంగు మారిన విరిగిన గింజలు, పురుగు పట్టిన గింజలు 3 శాతం లోపు ఉండాలని తెలిపారు. ఈ నాణ్యత ప్రమాణాలు కలిగిన కందులనే కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి రైతు తప్పనిసరిగా తమ పంటను ముందుగా రైతు సేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న రైతులకు మార్క్‌ఫెడ్ ద్వారా గోనె సంచులు మరియు రవాణా సౌకర్యం కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా రైతులు ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ రైతు సోదరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

కోర్టు రికార్డులను తనిఖీ చేసిన జిల్లా జర్జి

కోవెలకుంట్ల, జనవరి 10,ప్రభాతవార్త

కోవెలకుంట్ల జూనియర్ సివిల్ కోర్టును జిల్లా జర్జి అమ్మనరాజా అకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అయన స్థానిక పాండురంగ స్వామి దేవాలయంలో పూజలు చేశారు అక్కడ బార్ అసోషియేషన్ అధ్వర్యంలో జర్జికి స్వాగతించారు.అనంతరు కోర్టులో రికార్డులు అయన పరిశీలించారుఈకార్యక్రమంలో కోవెలకుంట్ల కోర్టు నందు సీనియర్ లాయర్లు వాసగిరి సాయికృష్ణమూర్తి, లక్ష్మినరసింహ, ప్రేమనాథ్, బాలమురళీకృష్ణ అంజనేయులు, రమేష్, చంద్రుడు, మల్లికార్జునరెడ్డి తదితరులు హాజరు అయ్యారు.

2026 ఛాంపియన్ లీగ్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం

బనగానపల్లె జనవరి 10 ప్రభాతవార్త :

2026 నంద్యాల లీగ్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను శని వారం మండలంలోని నందవరం గ్రామంలో శ్రీ చౌడేశ్వరీ దేవి దేవస్థాన పాలక మండలి చైర్మన్ .పి.సేతురామ నాగార్జున రెడ్డి ప్రారంభించారు. ఈలీగ్‌లో పాల్గొన్న జట్లకు బహుమతులు అందజే యనున్నట్లు ఆలయ దేవస్థాన పాలకమండలి చైర్మన్ తెలిపారు.

నాలుగు గోడల మధ్యన ఏమిజరిగిందో..! : బుగ్గన

నంద్యాల, జనవరి 10,ప్రభాతవార్తప్రతినిధి :

ఏపి,ముఖ్యమంత్రి, తెలంగాణ సియంల మధ్యన నాల్గు గోడల మధ్యన ఏమి జరిగిందో తెలంగాణ అసెంబ్లీలో సియం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే దీనికి కారణమని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గనరాజేంద్రనాదరెడ్డి సంచలఆరోపనులు చేశారు. శనివారము నంద్యాలలో అయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతో రేవంత్‌రెడ్డి మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకము అపామన్న రేవంత్‌రెడ్డి అన్నారని అరోపించారు. దీనికి అసెంబ్లీలో ప్రస్థావించడము ఏమిటని అమన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడులో నాల్గు గోడల మధ్య ఏమి మాట్లాడారని అయన ప్రశ్నించారు.రాష్ట్రానికి సంబందించిన అంశాలు గోప్యంగా ఎందుకు చర్చించారన్నారు. రెండు రాష్ట్రాల సియంలు రహస్యంగా మాట్లాడితే ప్రజలు ఏమనుకోవాలన్నారు. నిజ నిర్ధారణ కమిటిలో అన్ని పార్టిలతో కలిసి చర్చించాల్సిన అవసరము ఉంద

న్నారు. నాల్గు గోడల మధ్య ఒప్పందాలు ప్రజలకు అనుమానము కలిగిస్తున్నారు.తెలంగాణ సియం రేవంత్‌రెడ్డి మాటలు నమ్మాల్సిన పరిస్థితి ఉందన్నారు. రాయలసీమ లిఫ్ట్ స్కీం ఆగిపోతే పరిస్థితి ఉంటి అనిప్రశ్నించారు. రాయలసీమపూవు సియం చంద్రబాబుకు అదనపు బాధ్యత ఉంది రేవత్‌రెడ్డి మాటలు నిజమా? అబద్ధమా? తేల్చాలి జలయజ్ఞ నము పేరుతో వైయస్ రాజశేఖరరెడ్డి ప్రాజెక్టులు ప్రారంబించారని చెప్పారు. రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు నిజమేనని అనుమానము స్పష్టము నిజమా. కాదా. టిడిపి నేతలు సమాదానము చెప్పాలి. పోతిరెడ్డిపాడు వెడల్పుపై టిడిపినే అల్లరి చేసిందా. అనే అనుమానము ఉందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి కాకపోతే సీమకు తీవ్ర నష్టమన్నారు. అవగాహణ లేకుండా మాట్లాడితే మిమ్ములన్ని చరిత్ర క్షమించదని తెలుగు దేశం నాయకులపై వ్యంగ్యాస్త్రాలు సందించారు. మాజీ సియం జగన్‌మోన్‌రెడ్డి రాయలసీమ కోసవ ఎంత కృషి చేశారో మాకు తెలుసున్నారు. లిఫ్ట్ఇరిగేషన్ కు వ్యతిరేకముగా మాట్లాడితే సీమవాసులే నష్టపోతారు. రైతులను పట్టించుకోకుండా చంద్రబాబునాయుడు క్వాటమ్ కంప్యుటర్ అంటున్నారని బుగ్గన విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అవగాహణ లేకుం టిడిపి ప్రెస్ మీట్ పెట్టాదని బుగ్గన హితవు పలికారు.

పత్తికొండలో ఆదోని జిల్లా సాధన జేఏసి ఏర్పాటు చేసిన రామచంద్రయ్య, నూర్ అహ్మద్

పత్తికొండ జనవరి 10 ప్రభాతవార్త :

పత్తికొండ జిల్లా సాధన కమిటీ కన్వీనర్ గా బురుజుల నాగభూషణం ఎన్నిక. పత్తికొండ పట్టణంలోని సాయిబాబా ఆలయం ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి ఆదోని జిల్లా సాధన జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో పత్తికొండ పట్టణ మరియు నియోజకవర్గ ప్రముఖులు పాల్గొని ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి ప్రసంగించారు. ఆదోని జిల్లా సాధన ఉద్యమాన్ని పత్తికొండలో బలంగా తీసుకెళ్లాలని వక్త లందరూ తీర్మానించారు. ఈ సందర్భంగా కమిటీ ఏర్పాటు చేసుకొని సోమవారం నుండి దీక్షలు ప్రారంభించాలని జెఏసి తీర్మానించింది. సోమవారం నుండి దీక్షలు ప్రారంభం. ఈ కార్యక్రమంలో ఆదోని

జిల్లా సాధన జేఏసి నాయకులు నూర్ అహ్మద్, సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.రామచంద్రయ్య, మాదాసి,మాదారి కురువ సంఘం కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు గురజాల నాగభూషణం, క్రైస్తవ సంఘాల నాయకులు మరియు థామస్ గారు మరియు బీసీవై నాయకులు నరేంద్ర యాదవ్, టీచర్ నాయని లక్ష్మన్న, లోక్ సత్తా జయరాముడు, జేఏసీ నాయకులు అయ్యాళప్ప,కోదండ, దస్తగిరి నాయుడు, రాయచూర్ రామకృష్ణ, వీరభద్ర స్వామి సంగాల వెంకటేశు, వర్ల మోహన్,తదితరులు పాల్గొన్నారు.

లాడ్జి నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేసిన సీఐ

– భక్తుల వాహనాలకు పార్కింగ్ ప్రదేశాన్ని చూపాలి

మంత్రాలయం, జనవరి 10, ప్రభాతవార్త;

మంత్రాలయంలోని లాడ్జి నిర్వాహకులు లాడ్జిలలో బస చేయడానికి వచ్చిన భక్తుల వాహనాలకు పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేయించాలని సీఐ రామాంజులు ఆదేశించారు. శనివారం సీఐ మాట్లాడుతూ లాడ్జిలో బస చేయడానికి వచ్చిన భక్తుల యొక్క పూర్తి చిరునామా వివరాలను రాయాలన్నారు. లాడ్జి నిర్వాహకులు భక్తుల నుంచి బలవంతపు వసూలు చేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకుని, వారి యొక్క లాడ్జిలను సీజ్ చేస్తామన్నారు. లాడ్జి యొక్క యజమానులు వారి లాడ్జిలను సరైన నియమ, నిబంధనలు పాటిస్తూ అనుమతులు ఇవ్వాలే తప్పా సరైన నియమ, నిబంధనలు పాటించని పక్షంలో లాడ్జి యజమానులై క్రిమినల్ కేసులు చేస్తామన్నారు లాడ్జి యొక్క ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాల్లో లాడ్జి చుట్టుపక్కల సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. జాతీయ రహదారి పక్కన ఉన్న లాడ్జి యజమానులు రహదారిలో వాహనాలను ఆపకుండా చూడాలన్నారు. సరైన చిరునామా వివరాలను నమోదు చేయని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. లాడ్జి నిర్వాహకులు వారి యొక్క లాడ్జి ముందు అనుమతులు లేకుండా హోటళ్లు కానీ, టీ కొట్టులు కానీ పెట్టి భక్తులకు గానీ

ప్రజలకు గానీ ఇబ్బందులకు గురి చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాడిరైతులకు అండగా కూటమి ప్రభుత్వం

కొత్తపల్లె, జనవరి 10, ప్రభాతవార్తః

పశుసంపద రక్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన శనివారం మండల పరిధిలోని బావాపురం గ్రామంలో నూతనంగా రూ.2 లక్షలతో నిర్మించిన మినీ గోకులం షెడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు మంచిచేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రైతులు ఆధునిక పద్ధతులతో పశుపోషణ చేపట్టి తమ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. గోకులం షెడ్డు సబ్సిడీ పథకం ద్వారా పశుపోషణ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చేవిధంగా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈరాయితీలతో రైతులు తమ వ్యవసాయ అనుబంధ రంగాలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, కో క్లస్టర్ ఇంచార్జీ అమరన్నాథ్ యాదవ్, మండల నాయకులు జహరుల్లా, షమివుల్లా, మహేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం.. కేసు నమోదు..!

కోసిగి, జనవరి 10, ప్రభాతవార్త

కోసిగి గ్రామంలోని రంగప్పగట్టు వీదిలో నివాసం ఉంటున్న నాయిని నాగవేణి(16) అనే బాలిక అదృశ్యమయినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి విలేకర్లకు తెలిపారు..ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు నాగవేణి అనే బాలిక ఈ నెల 8వ తేది రాత్రి 9 గంటల నుండి 9వ తేదిఉదయం మధ్యలో ఇంటి నుండి అదృశ్యమయినట్లు తెలిపారు..కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల గ్రామాలల్లో వెతికినా ఆ బాలిక ఆచూకి తెలియలేదన్నారు.. కాగా ఆ బాలిక నీలం రంగు జాకెట్, గోధుమ రంగు లంగా వేసుకుని సుమారు 4.8 అడుగుల ఎత్తుగా ఉన్నట్లు చెప్పారు..కావున ఈమె ఎక్కడ ఆచూకి లభిస్తే వెంటనే కోసిగి పోలీసుస్టేషన్‌కు తెలుపగలరన్నారు.. ఈ విషయంపైఅదృశ్యం అయినట్లు బాలిక తల్లి నాయిని యంకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు..

చెడు వ్యసనాలకు బానిస కాకూడదు

ఆదోని జనవరి 10 ప్రభాతవార్త :

దీక్ష చేపట్టేవారు చెడు వ్యసనాలకు బానిస కాకుండా సద్గురునులతో కలిగి సన్మార్గంలో నడవాలని కళ్ళు మటన్ పీఠాధిపతి శ్రీ గురు సిద్ధ దేవర అన్నారు శనివారం జన జాగృతి పాదయాత్రలో భాగంగా దానాపురం గ్రామంలో పూజ్యులు కళ్ళు మఠం శ్రీ గురు సిద్ధా దేవర శనివారం గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానాపురం మండల ప్రతి ఇంటికి పాదయాత్ర చేస్తూ రుద్రాక్ష కటంలో ధరించే మానవులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా సద్గురునాలతో కలిగి సన్మార్గంలో నడవాలని ఈతో పలికారు అదే విధంగా సాయంత్రం 6 గంటల నుంచి 8:00 వరకు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు అనంతరం అన్నదాత కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనపురం గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఈరన్న గౌడ్ మల్లికార్జున సిద్ధప్ప భీమన్న గౌడ్ నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ డే

కర్నూలు విద్య, జనవరి 10, ప్రభాతవార్తః

చిన్నటేకూరులోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ వార్షికోత్సవం డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధినేత కేజె రెడ్డితో పాటు మాంటిస్సోరి పాఠశాల అధినేత కెఎన్‌వి రాజశేఖర్, సర్వేపల్లి పాఠశాల కరస్పాండెంట్ శేషన్న, శ్రీలక్ష్మీ పాఠశాల కరస్పాండెంట్ దీక్షిత్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా ఢిల్లీ పబ్లిక్ పాఠశాల అధినేత కెజె రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో చక్కటి వాతావరణం, ఆహ్లాదకరంగా ఉంటుంది. పాన్ ఇండియా ఉపాధ్యాయులచే ఆంగ్లంలో బోధిస్తారన్నారు. తత్వ సాంస్కృతిక కార్యక్రమంలో పంచభూతాల గురించి పాఠశాల విద్యార్థులు ప్రో గ్రామ్ ప్రదర్శించారు. పిల్లల డ్యాన్స్ ప్రోగ్రామ్ తల్లిదండ్రులను అతిథులను అకర్శించాయి. విద్యార్థులు ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, తల్లిదండ్రులను, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జస్మిత్ కౌర్, కో ఆర్డినేటర్ గోపిక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు యువతలో దేశభక్తిని పెంచుతాయి

– క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

పాములపాడు, జనవరి 10, ప్రభాతవార్తః

యువతలో క్రీడలు దేశభక్తిని పెంచుతాయని ప్రతి యువకుడు దేశభక్తిని కలిగి ఉండాలని మాజీ శాసన సభ్యులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పాములపాడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హైస్కూల్ నందు సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా టెలికాం సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈటోర్నమెంటు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ తిరుపాలు హాజరయ్యారు. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి యువత ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ఇండియా అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా వెళ్తుతుందన్నారు. నరేంద్ర మోడీని ప్రపంచ దేశాలన్ని అభినందిస్తున్నాయన్నారు. ఈవిషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక ఇండియాపై అనేక విధాలుగా ఇరుచుకపడుతున్నారని ట్రంప్ ఇండియాను ఏమి చేయలేరన్నారు. యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కులమత బేదం లేకుండా అన్ని మతాల వారు క్రీడల్లో వివిధ రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. తెలుగు రాష్ట్రాల్లో పండుగల సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించడం మన సాంప్రదాయాలకు చిహ్నం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రమేష్‌ను అభినందించారు. పాములపాడు ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ యువత చేడు మార్గాలకు వెళ్లకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని రమేష్‌కు అభినందనలు తెలిపారు. వివేకానంద విద్యావిహార్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిగా 1721 సంవత్సరం కలకత్తాలో క్రికెట్ ప్రారంభం కాగ దేశమంతా విస్తరించి నేడు ప్రధాన ఆటగా క్రికెట్ నిలిచిందన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌ను రిబ్బన్ కట్‌చేసి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు.

ఈటోర్నమెంటులో దాదాపు 40 టీమ్‌లు పాల్గొంటున్నాయి. ఈకార్యక్రమంలో డా.రాజు, మాజీ జడ్పీటిసి నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ కురువ యల్లయ్య, సర్పంచ్ చింతల నారాయణ, నాయకులు వెంకటేశ్వర్లు, బాలీశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మధుకృష్ణ, సాయికృష్ణ, గాండ్ల సురేష్, గౌండా అన్వర్‌బాష, వివిధ గ్రామాల నాయకులు యువకులు పాల్గొన్నారు.